భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

24, సెప్టెంబర్ 2025, బుధవారం | భారత్ సమాచార్

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి: ఎమ్మెల్యే యశస్విని

భారత్ సమాచార్.నెట్, జనగామ: పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, భవన నిర్మాణాలు వంటి ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. నిధులను సద్వినియోగం చేసుకుని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు. పనులలో జాప్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు.

మరిన్ని కథనాలు

DMJU: డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి: రాజేంద్రప్రసాద్

© 2025 Bharath Samachar